క్లుప్తంగా

ఘనంగా బూచేపల్లి పుట్టినరోజు వేడుకలు



బూచేపల్లి పుట్టినరోజు వేడుకల్లో డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ యువకుడైన బూచేపల్లి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డికి తినిపించి అందరికి పంచిపెట్టారు. పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ పఠాన్ రియాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యనమల మాధవి, బూత్ కమిటీ అధ్యక్షుడు కొమ్మాలపాటి మధు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు వసంత్, పిన్నిక శ్రీనివాసులు, పాలూరి శ్రీనివాసులరెడ్డి, బచ్చల బాలకోటు, రాపూరి ప్రభావతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు, వృద్ధులకు చీరలు పంపిణీ

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గార్లపేట రోడ్డులోని ఓల్డేజ్ హోంలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కటికల వెంకట రత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ నాయబ్ రసూల్, కోఆప్షన్ సభ్యుడు రహీం, ఎస్‌కే జిలాని, తమ్మినేని సుజాతరెడ్డి, నాగమణి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, దేవకి రాజీవ్, దాసరి మురళీ, పోలకసిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, ఎస్‌కే ఖాశింసా, కరీముల్లా, రహిమాన్, నాగూర్‌వలి, వై దేవరాజ్, గోడినారాయణరెడ్డి, సంగటి మహేంద్రా, హనుమారెడ్డి, ఆంధ్రా వెంకటరావు, ఇండ్లా శ్రీకాంత్, మదార్‌వలి, ఇసాక్, తమ్మినేని ఉమా శంకర్‌రెడ్డి, విల్సన్ మడతల వెంకటేశ్వరరెడ్డి, ఏకుల సుబ్బారెడ్డి, దారుకుమల్లి కోటిరెడ్డి, ఈర్ల శ్రీను, కేశవ, షకీలా, భారతీ, సుస్మితా, మహేశ్వరి పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్, జెడ్పీటీసీ, ఎంపీపీ



పొన్నలూరులో ప్రత్యేక అలంకరణలోస్వామి వారి దంపతులు



పెద్దకల్లగుంటలో ప్రత్యేక అలంకరణలో సీతారాముల వారు



కోదండరాములవారి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి సురేష్



శీలంవారిపల్లెలో తలంబ్రాలు పోస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి దంపతులు

జయజయ రామ.. జానకి రామ!

- వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు
- కిటకిటలాడిన ఆలయాలు
- సీతారాముల కల్యాణాలకు ప్రత్యేక ఏర్పాట్లు

కొండపి/పొన్నలూరు/సింగరాయకొండ/టంగుటూరు: సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కలంకమైన ప్రేమ, హనుమంతుని అంచలంచలమైన భక్తి, దశరథ రాముల మధ్య కనిపించే తండ్రి కుమారుల ప్రేమ అందరికీ ఆదర్శనీయమని అర్చకులు పేర్కొన్నారు. చైత్రశుద్ధ నవమినాడు శ్రీరాముడి పండుగ శ్రీరామనవమిని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. కొండపి మండల పరిధిలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామాల్లోని రామాలయాలకు రంగులు దిద్ది, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు వేశారు. సీతారాముల కల్యాణం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణంలో గ్రామస్తులు నూతన వస్త్రాలు ధరించి సీతారాముల దంపతులకు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. పొన్నలూరు, చెన్నిపాడుతో పాటు పలు గ్రామాల్లో విచ్చేసిన భక్తులకు పానకం, వడపప్పు పంచి పెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో స్వాములవారిని మేళతాళాలతో పల్లకిపై ఘనంగా ఊరేగించారు.

■ కొండపిలోని కామేపల్లి రోడ్డులో వేంచేసి ఉన్న కోదండరామస్వామి దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ చేబ్రోలు వెంకటేశ్వర్లు, కార్యదర్శి బచ్చు మురళి, శ్రీనివాసరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు. పెద్దకండ్లగుంట హరిజనవాడలో వైస్సార్ సీపీ నాయకుడు నల్లపు మాల్యాద్రి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కట్టవారిపాలెం గ్రామంలో మన ఊరి వికాసం ఆధ్వర్యంలో అంగలకుర్తి నరసింహారావు దంపతులు కల్యాణం నిర్వహించారు.



వెంగపల్లిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కొండపిలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



కనిగిరిలో కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు



పామూరులో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఏరువారిపల్లిలో అన్నదానం ప్రారంభిస్తున్న నాయకులు



జమ్ములపాలెంలో ప్రత్యేక అలంకరణలో సీతారాములు

ఘనంగా సీతారాముల కల్యాణం..

పామూరు/హనుమంతునిపాడు/పీసీపల్లి/సీఎస్‌పురం(పామూరు)/కనిగిరిరూరల్:

■ హనుమంతునిపాడు మండలంలో వెంగపల్లి, తిమారెడ్డిపల్లి, సీతారాంపురం, కొత్తపల్లి, ఉమ్మనపల్లి, కూటాగుండ్ల, హాజీపురం గాయంవారిపల్లి ,నల్లగండ్ల తదితర గ్రామాల్లో స్వామి వారి కల్యాణ వైభవంగా జరిపారు. స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి, వెంగపల్లి, తిమ్మారెడ్డిపల్లి, నల్లగండ్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ముక్కులు తీర్చుకున్నారు.

■ పీసీపల్లి మండల పరిధిలోని గోపవరపు వారిపల్లిలో సీతారామ కల్యాణం మల్లికార్జున్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. కదిర్లపాడులో జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పోలు జయరాం రెడ్డి దంపతులు కళ్యాణ నిర్వహించారు. అర్చకులు పలుకూరి సుబ్బారావు స్వామి కల్యాణ క్రతువు నిర్వహించారు.



పీసీపల్లి: సీతారాముని కల్యాణంలో దంపతులు, భక్తులు

కోదండరామస్వామి శాంతి కల్యాణం

శ్రీరామ నవమి పండుగ పర్వదిన వేడుకలను మండల కేంద్రమైన సీఎస్‌పురం, మండలంలోని శీలంవారిపల్లె, అయ్యలూరివారిపల్లె, బోయమడుగుల, డీజీపేట, అరివేముల, కోవిలంపాడుతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని శీలంవారిపల్లెలోని రామాలయంలోఅర్చకులు సీతారాముల ఉత్సవ మూర్తులకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కుటుంబస భ్యుల ఆధ్వర్యంలో శాంతి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివార్లకు కదిరి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో కదిరి పార్థసారథి, ప్రకాశరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన, వెంకటరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతిరెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, ఉపసర్పంచ్ టీ బాబూరావు, చల్లా రాఘవులు, భక్తులు పాల్గొన్నారు.

కనిగిరిలో రాములోరి పెళ్లి సందడి..

పట్టణంతో పాటు, మండలంలోని వివిధ ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం కనుల విందుగా నిర్వహించారు. స్థానిక జవహర్ లాల్ వీధిలోని హనుమాన్ భజన సంఘం వద్ద జరిగిన సీతారాముల కల్యాణోత్సవానికి షిర్డి సాయిబాబ దేవస్థానాల సమాఖ్య ట్రెజరర్ దేవకి సుబ్రహ్మణ్యం , భాగ్యలక్ష్మీ దంపతులు ముత్యాల తలంబ్రాలను బహూకరణ చేశారు. వేద పండితులు ఇందుకుమార్ శర్మ, అనీల్, గంద్రకోట వాసుల పర్యవేక్షణలో కల్యాణ తంతు వైభవంగా జరిగింది. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్సై టీ శ్రీరాంలు విశిష్ట పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు గట్టుపల్లి మల్లికార్జున, దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లి కార్జునరావు, సంగరాజు మనోజ్, ఏల్చూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తపేటలోని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ దంపతులు సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఏరువారిపల్లిలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, విశ్రాంత ఎంఈఓ నాగిరెడ్డి, యేరువ చిన్నపరెడ్డి,ఆటో జగన్‌లు ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదానం చేశారు. పలు ఆలయాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ పులిశాంతి గోవర్ధన్ రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, దరిశి వెంకట సుబ్రహ్మణ్యం, మాదాల వెంకట సుబ్బారావు, తడికమళ్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వివిధ పార్టీల నాయకులు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

■ పామూరు పట్టణంలోని రాచూరివారివీధి, సీఎస్ పురంరోడ్డు, ఆకులవీధిలోని కోదండరామస్వామి దేవస్థానాలతో పాటు మండలంలోని గోపాలపురం, తూర్పు కట్టకిందపల్లె, బొట్లగూడూరు, తూర్పు కోడిగుడ్లపాడు, బలిజపాలెం గ్రామాల్లో అర్చకులు వేద మంత్రాలతో సీతారాముల మూలవిగ్రహ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి..

సింగరాయకొండ రైల్వేస్టేషన్ రోడ్డు లోని కోదండరామస్వామి దేవస్థానంలో రాముల వారిని చందనంతో అలంకరించి కల్యాణోత్సవం వైభవంగా జరగగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు సురేష్‌ను ఆశీర్వదించారు. తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన స్వయంగా పంపిణీ చేశారు. షిరిడి సాయిమందిర్‌లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి, పిన్నిక శ్రీనివాసులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యనమల మాధవి, గాదంశెట్టి విజయ్, సోమిశెట్టి సురేష్ తదితరులు కల్యాణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు.

■ టంగుటూరు మండలంలో జమ్ములపాలెంలోని రామాలయంలో అర్చకులు మూర్తి, కోదండరామ స్వామి ఆలయం, పొందూరులోని సీతా రామచంద్రస్వామి ఆలయాల్లో స్వామివారి సీతారాముల కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వడపప్పు, పాన కం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వల్లూరమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురం మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం స్థానిక డీజీపేట రోడ్డులోని ఆర్ఎంఎస్ కల్యాణ మండపంలో నేడు సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావును పార్టీ సమీక్ష సమావేశాలకు హాజరుకావాలని శీలంవారిపల్లెలోని ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. కమిటీలపై మండల పార్టీ అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డిలు ఆయనతో చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ హాజరవుతారన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, కదిరి ప్రకాశరావు, రమణయ్య, సర్పంచ్ షేక్.ఖాదర్ బీబుజ్జి, టి.బాబూరావు, సిద్దు వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి, ఇండ్ల బాలయ్య, బసివి చంద్రశేఖర్, మన్నేపల్లి రవి, యం.నారాయణరెడ్డి, సిద్దు వెంకటేశ్వరరెడ్డి, దుగ్గిరెడ్డి రమణారెడ్డి పలువురు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కదిరితో నాయకులు

దానమ్మకు నివాళులు



దానమ్మ మృతదేహానికి నివాలర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

హనుమంతునిపాడు: మండల కేంద్రం హనుమంతునిపాడు ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన జుటిక దానమ్మ మృతదేహానికి ఆదివారం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గ్రామ సర్పంచ్ కత్తి రాజారావులు మండల నాయకలు దానమ్మ మృతదేహానికి నివాలర్పించి ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలి, నాయకులు శ్రీరాములరెడ్డి, వి.జక్రయ్య, దేవయ్య, దానియేలు తదితరులు ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి కృషి

ఉలవపాడు: పెదపట్టపుపాలెం గ్రామంలో బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరామనవమి వేడుకలకు పెదపట్టపుపాలెం వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. బకింగ్‌హామ్ కెనాల్‌పై బ్రిడ్జి లేకపోవడం వలన వేటకు వెళ్లేందుకు ఇబ్బందులుపడుతున్నారని గ్రామస్తులు తెలిపారని ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కనిగిరిరూరల్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం అంకితమై కోట్లాది కార్యకర్తలతో అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ అవతరించిందని కొనియాడారు. తొలుత పార్టీ జండాను నాయకులు ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముక్కు వెంకట రెడ్డి, తిప్పులూరు శ్రీనివాసులు, వెంకట్, నవీన్, అంబాల కిషోర్, మజోజ్, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తలపనేని రమేష్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



సింగరాయకొండలో జెండా ఆవిష్కరించిన బీజేపీ నాయకులు

ముస్లిం సమాజానికి కూటమి ద్రోహం

- వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడం దుర్మార్గం
- ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు

కందుకూరు: వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడం ద్వారా ముస్లిం సమాజానికి కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో ముస్లింలను వాడుకుని ప్రస్తుతం వెన్నుపోటు పొడిచారని, తెలుగుదేశం, జనసేన పార్టీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇచ్చి మైనార్టీలపై వారికి ఎలాంటి ప్రేమ ఉందో నిరూపించాయన్నారు. మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే ఆ రెండు పార్టీలు భావిస్తున్నాయని, నల్లబిల్లును వ్యతిరేకించాలని ముస్లిం పెద్దలు కోరినప్పటికీ చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా జరిగిన ఇఫ్తార్ విందులోను ముస్లింలకు అన్యాయం జరగకుండా చూస్తానని చెప్పిన చంద్రబాబు చివరికి ముస్లింలను మోసం చేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ముస్లింలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదని, తెలుగుదేశంలో ఉన్న మైనార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తమ పదవులకు రాజీనామా చేసి బయటకు రావాలని డిమాండ్ చేశారు. ముస్లింల గొంతుకోసిన టీడీపీలో కొనసాగితే భవిష్యత్‌లో తగినగుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె రఫీ, మస్తాన్‌వలి, రహీం, బాబు, సుల్తాన్, ఖాజాహుస్సేన్, బికారి, జిలాని, అబ్దుల్‌కలాం, ఖాదర్‌భాషా, వలి, దస్తగిరి, ఆదామ్‌బి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ముస్లిం నాయకులు

వైభవంగా గంధోత్సవం

సింగరాయకొండ: స్థానిక షిరిడి సాయిమందిర్‌లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారికి కళ్యాణోత్సవం నిర్వహించి సాయంత్రం గంధోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ రోడ్డు లోని కోదండరామ స్వామి దేవస్థానం నుంచి షిరిడి సాయిమందిర్ వరకు మహిళలచే కోలాటం, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. తరువాత ఆలయ నిర్వాహకుడు కొల్లూరి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో సాయిబాబాకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, అభిషేకం



మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, అనంతరం స్వామివారికి అభిషేక కార్యక్రమం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ పంచామృతాలతో స్వామివారి ఉత్సవమూర్తికి అభిషేకం గాంచారు. అదేవిధంగా గోశాలలో గోపూజ నిర్వహించారు. అనంతరం మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణగాంచి స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మునేని చిన్న ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహ బాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు బీటీఏ నాయకుల నివాళి

కందుకూరు: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నివాళి అర్పించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన గుర్తు చేసుకుంటూ నివాళులర్పించడం అభినందనీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి జీవితాంతం పోరాడిన అంబేడ్కర్ నేటి యువతకు ఆదర్శనీయుడని, నేటి తరానికి ఆయన త్యాగానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 14న జరిగే అంబేడ్కర్ జయంతి వేడుకలను ఉత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 20న జరగనున్న స్రామాట్ దమ్మాశోక్ 2329 జయంతి సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కె అంజయ్య, కె మోహన్‌రావు, ఎస్‌కె అబ్దుల్లా, కొండలరావు, పి వెంకట్రావ్, కె వెంకటేశ్వర్లు, బి కేశవులు తదితరులు పాల్గొన్నారు.